
# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com

18 వ వసంతంలోకి



మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట

సోమవారం 28 అక్టోబర్ 2024


## రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం పని చేస్తున్నది

### : దామోదర్ రాజనర్సింహ, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి

- జోగిపేట మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారానికి హాజరైన దామోదర్ రాజనర్సింహ
- రైతుల సంక్షేమం కోసం పనిచేసి పాలకవర్గం రైతుల మెప్పు పొందాలి
- రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగు కోసమే సన్న రకాలకు ప్రాధాన్యత
- సన్న రకాలకు రాష్ట్ర ప్రభుత్వం 500 బోనస్ అందజేస్తోంది
- బోనస్ ఇవ్వడం ద్వారా రైతుల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి






మిగతా 8లో

## విద్యార్థులు ఆరోగ్య పరిస్థితిపై ఆసుపత్రి లో వైద్యులతో కలెక్టర్ సమీక్ష



మిగతా 8లో

## బాణాసంచా విక్రయాలకు అనుమతి తప్పనిసరి

### : సిపి అనురాధ



మిగతా 5లో

## రాష్ట్ర వ్యాప్తంగా 76 ట్రామా సెంటర్లు

- కులగణనతో అన్ని వర్గాలకు సముచిత న్యాయం
- అందోల్ కి 3500 ఇందిరమ్మ ఇళ్ల
- జోగిపేటకు నర్సింగ్ కళాశాల
- వ్యాపారపరంగా జోగిపేటకు  పూర్వ వైభవం తీసుకొస్తా
- రాష్ట్ర వైద్యా ఆరోగ్య శాఖ మంత్రి సీ.దామోదర




మిగతా 5లో

## ఉమ్మడి మండలంలో  ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి



మిగతా 4లో

# పొగాకు రహిత యువతను మార్చుదాం

**- విష్ణువర్ధన్ రెడ్డి పొగాకు జిల్లా నియంత్రణ విభాగము సూపర్వైజర్ -సంగారెడ్డి మాత శిశు సంరక్షణ హాస్పిటల్ నందు పొగాకు నియంత్రణపై ర్యాలీ స్థానిక - ఎమ్మెల్యే చింత ప్రభాకర్ నిర్వహించారు మరియు , సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించినారు**

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి..బస్టాండ్ పరిసర ప్రాంతాలు నందు. మార్కెట్ నందు పొగాకు వాడకం ద్వారా కలిగే దుష్పర్ నామాలు గురించి అవగాహన కల్పించినరు. పలు విద్యాసంస్థలు సందర్శించి విద్యార్థి విద్యార్థులకు ఈరోజు పలు ఆరోగ్య అంశాలపై వివరించినారువిష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఈరోజు ముఖ్యంగా యువత మరి పొగాకు వాడకలు విచ్చలవిడిగా జరుగుతున్నాయి ఈ విషయమై కేంద్ర ప్రభుత్వం 60 రోజులు టొబోకో ఫ్రీ యూత్ క్యాంపెయిన్ 2.0ప్రారంభించడం జరిగింది ముఖ్యంగా యువతకు పొగాకు వాడకం దూరంగా ఉంచడం. పొగాకు రహిత గ్రామాలకు తీర్చిదిద్దడం పొగాకు రహిత విద్య సంస్థలు తీర్చిదిద్దడం లక్ష్యంగా ముందుకు సాగుతున్నాము నేటి యువత పొగాకువస్తువులైన బీడీ సిగరెట్ జరదా గుట్కా పాన్ మసాలాలు సేవించి చిన్న వయసులోనే వివిధ రకాల క్యాన్సర్, గుండె జబ్బులు, ఊపిరితిత్తులు వ్యాధుల బారిన పడుతున్నారు. బహిరంగ ప్రదేశంలో పొగాకు తాగినప్పుడు వారి పిలిచిన పొగను ఇతను పీల్చడం ద్వారా ఇతరులు వ్యాధుల బారిన పడుతున్నారు. ముఖ్యంగా గమనించలి మానవ శరీరం నికోటిన్ అలవాటు పడి తర్వాత వ్యసనం గురై జీవితంలో ఎన్నో ఇబ్బందులు గురై అకాల మరణం సంభవిస్తున్నాయి ఆరోగ్యశాఖ వారు నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము ముఖ్యంగా టెలిమానస్ 14416 ద్వారా కౌన్సిలింగ్ ఇస్తున్నాము అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎన్ సి డి క్లీనింగ్ నందు. బిపి, షుగర్, క్యాన్సర్ సంబంధించిన ప్రాథమిక పరీక్ష నిర్వహించి వాళ్లకు సలలుసూచనలు ఇవ్వడం జరుగుతుంది. ప్రతి ఒక్కరు సంపూర్ణ ఆరోగ్యంగా ఉ




ండాలి వివిధ సమస్యలతో ఒత్తిడికి లోనవుతున్నారు తర్వాత వివిధ వ్యసనాలకుగురై బానిసై కుటుంబాన్ని మరియు తన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు ప్రతి ఒక్కరు తన ఆరోగ్యం తన చేతిలోనే ఉన్న విషయాన్ని మర్చిపోయి వివిధ అలవాటు ద్వారా అనారోగ్య గురి కవద్దన్నారు ప్రతి ఒక్కరు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని కోరారుపొగాకు ఉత్పత్తులను బహిరంగ ప్రదేశంలో సేవించినచో జరిమానా విధిస్తామని హెచ్చరించినారు ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా భావించి పొగాకు రహిత గ్రామాలకు తీర్చిదిద్దడం లక్ష్యంగా చేసుకుని ముందుకు సాగాలని కోరుతున్నాం .ఈ కార్యక్రమంలో డాక్టర్ మాధవి కసాల బుచ్చిరెడ్డి, కొండల్ రెడ్డి, డాక్టర్ శ్రీహరి. వెంకటేశ్వర్లు. శివ కుమార్ ప్రజాప్రతినిధులు సిబ్బంది ,సెక్యూరిటీ సిబ్బంది ఇతరులు పాల్గొన్నారు.

# జ్ఞాన సమాజ నిర్మాణమే లక్ష్యం

**స్వేరోస్ జాతీయ మహాసభలో చైర్మన్ మామిడాల ప్రవీణ్**



బెజ్జంకి,సూర్యన్యూస్: జ్ఞాన సమాజ నిర్మాణమే లక్ష్యంగా స్వేరోస్ అడుగు వేస్తుందని,సామాజిక రుగ్మతల మీద పోరాటం చేస్తున్న స్వేరోస్ ఒక ఉద్యమం లాంటిదని స్వేరోస్ నెట్ వర్క్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ మామిడాల ప్రవీణ్ అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో మహాసభ కన్వీనర్ బొర్ర సురేష్ కుమార్,స్వేరోస్ జిల్లాధ్యక్షుడుఉప్పులేటి బాబు ఆధ్వర్యంలో స్వేరోస్ నెట్ వర్క్ జాతీయ మహాసభ నిర్వహించారు.మహాసభకు ముఖ్య అతిథులుగా సొలోమోన్ యూ.ఎస్,రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ ఎన్. చంద్రబాబు,టీఏఎస్ఎస్ అధ్యక్షుడు నల్ల బాబు హాజరయ్యారు.స్వేరోస్ నెట్ వర్క్ వ్యవస్థాపకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సారధ్యంలో వ్యక్తిత్వాన్ని పెంపొందించి జ్ఞానార్జనే ధ్యేయంగా అట్టడుగు వర్గాలను అభ్యున్నతులను నడిపించే సరికొత్త పాత్ర స్వేరోస్ పోషిస్తుందని ముఖ్య అతిథులు కొనియాడారు.రాష్ట్ర చీఫ్ కన్వీనర్ బలుగురి దుర్గయ్య, వీరయ్య ప్రకాష్,మాతంగి మారుతి,సీనియర్ స్వేరో బోనగిరి ప్రభాకర్,చిన్ని కృష్ణ,స్వామి,ప్రవీణ్,మోహన్, రాజు,అనిల్ స్వేరోస్ నెట్ వర్క్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పత్తి సాగులో గంజాయి సాగు

**- ఎక్సైజ్ పోలీసులకు పట్టుబడిన రైతు.. - 16 కేజీల గంజాయి, 17 గంజాయి మొక్కల అవశేషాలు స్వాధీనం.**

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.. పత్తి పంటలో లాభాలు వస్తాయో రావు తెలియదు కానీ.. పత్తి సాగులో గంజాయి సాగు చేస్తే రెట్టింపు లాభాలు వస్తాయని ఓ రైతు పత్తి సాగులో గంజాయి సాగు చేసి ఎక్సైజ్ పోలీసులకు పట్టుబడ్డ ఉదంతం సంగారెడ్డి జిల్లాలో వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే.. సంగారెడ్డి జిల్లా మట్టుపల్లి మండలం ఉసిరికల గ్రామంలో మన్నె విటల్ అనే రైతు తనకు ఉన్న భూమిలో ప్రతి సాగు చేశాడు. పత్తి సాగులో మధ్య మధ్యలో 17 గంజాయి మొక్కలను పెంచాడు.

ఈ మొక్కలను ఎండబెట్టి పత్తి చేనులో ఉన్నటువంటి కొట్టం గంజాయి మొక్కల నుంచి గంజాయిని వేరు చేసి గంజాయిని ఎండబెట్టి శుద్ధి చేశాడు. అమ్మకానికి గంజాయిని తయారుచేసిన క్రమంలో శనివారం సంగారెడ్డి ఎక్సైజ్.ఎస్ టి ఎఫ్ పోలీసులు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గంజాయి తో పాటు గంజాయి మొక్కల అవశేషాలను కూడా ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ఈ గంజాయిని పట్టుకున్నటువంటి ఎస్ టి ఎఫ్ టీమ్ లో సీఐ వీనారెడ్డి, ఎస్సై అనిల్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ విఠల్, కానిస్టేబుళ్లు సతీష్ మోహన్ రామారావు నాయకులు ఉన్నారు. ఇదే సంగారెడ్డి జిల్లాలో గత నెలలో మారేడుపల్లి గ్రామంలో పత్తి చేనులో 20 గంజాయి మొక్కలను పెంచుతున్నట్లు గుర్తించిన ఎక్సైజ్ పోలీసులు

వాటిని స్వాధీనం చేసుకున్నారు ఆ రైతుపై కేసు నమోదు చేశారు. గంజాయిని పట్టుకున్నటువంటి ఎక్సైజ్ టీం ను ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ వివి కమలహాసన్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ హరికిషన్, అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, ఏ ఈ ఎస్ శ్రీనివాసరావు అభినందించారు.

# పర్యాటకులతో కిటకిటలాడిన సింగూరు ప్రాజెక్టు

**- జిల్లాల నుండి భారీ ఎత్తున సింగూరు ప్రాజెక్టును చూసేందుకు భారీగా**
**- తరలివచ్చిన ప్రజలు.- జోరుగా చేపల విక్రయాలు**
**- సంతోషం వ్యక్తం చేస్తున్న ప్రాజెక్టు వద్ద ఉన్న చిరు వ్యాపారులు**



పుల్కల్ మేజర్ న్యూస్: ఉమ్మడి మెదక్ జిల్లాలోనే అతిపెద్ద ప్రాజెక్టు అయినా సింగూరు ప్రాజెక్టు అట్టి ప్రాజెక్టు నేడు పరవాళ్ళు తొక్కడంతో అట్టి ప్రాజెక్టును చూసేందుకు మన జిల్లా ప్రజలే కాకుండా ఇతర జిల్లాల నుండి భారీ మొత్తంలో పర్యాటకులు వచ్చి అట్టి ప్రాజెక్టును చూసి సంబరాలు జరుపుకుంటున్నారు అంతేకాకుండా ముఖ్యంగా మంజీర చేపలంటే ప్రతి ఒక్కరికి ఇష్టమే అయినప్పటికీ అట్టి ప్రాజెక్టు వద్ద చిరు వ్యాపారాలు తమ చేపలను ఎప్పటికప్పుడు పట్టి స్వచ్ఛమైన చేపలను ప్రజలకు అతి తక్కువ ధరలకే చేపలు దొరకడం ఎంతో సంతోష దాయకమని పర్యాటకులు తీవ్ర హర్ష భావం వ్యక్తం చేస్తున్నారు అంతేకాకుండా ప్రాజెక్టు దిగువ భాగంలో ఉన్న అన్ని రకాల సౌకర్యాలు కలిగిన పార్కును చూసి ఇతర ప్రాంతాల ప్రజలు తీవ్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు కావున ప్రాజెక్టు వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పుల్కల్ పోలీసులు గట్టి భద్రత ఏర్పాటు చేశారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినీ

## మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే

నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు అదేవిధంగా నారాయణఖేడ్ నియోజకవర్గనికి మొదటి విడతలోనే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను మంజూరు చేసినందుకు నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రజలు తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు అలాగే నారాయణఖేడ్ నియోజకవర్గనికి పలు అభివృద్ధి కార్యక్రమాలకు మరియు కావలిసిన నిధులు





మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరడం జరిగింది దానికి ముఖ్యమంత్రి కూడా సానుకూలంగా స్పందించడం జరిగింది అని అన్నారు ఈ కార్యక్రమంలో మహబూబ్ నాగర్ శాసనసభ్యులు యెన్నెం శ్రీనివాస్ రెడ్డి జడ్చర్ల శాసనసభ్యులు అనిరుద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# పుస్తె మెట్టెలు అందజేసిన ఐవిఆర్ ఫౌండేషన్



హత్నూర మేజర్ న్యూస్.. సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని కాసాల గ్రామానికి చెందిన దండు శంకర్ పద్మల, కూతురు వాణి, వివాహానికి ఏవిఆర్ ఫౌండేషన్ చైర్మన్ శరత్ చంద్ర పుస్తె మెట్టెలను ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ఏవిఆర్ ఫౌండేషన్ ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేయడంతో పాటు పేదింటి వధువు ఆడపడుచులకు మా పెద్దల జ్ఞాపకార్థం పుస్తె మేట్టలను అందజేయడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు. సేవ చేయడంలో ఉన్నటువంటి తృప్తి దె నిలో లేదని అందుకనే మానవసేవే మాధవసేవ అనే నినాదంతో కార్యక్రమాలు చేయడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో చెలిమిటి , భాగయ్య,చెరువుముంగటి లింగేశ్వర్, రాములు, ఏవిఆర్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలు గబ్బు గబ్బు పట్టించుకోని అధికారులు

**- కదలని మురికి నీరు - తొలగని చెత్త - అధికారుల పర్యవేక్షణా లోపం - గల్లీలకు రాని చెత్త బండి**

**- సమస్యల సుడి గుండంలో మండల కేంద్రము - రాత్రికి దోమల బెడద**



మిరుదొడ్డి,మేజర్ న్యూస్ : ప్రత్యేకాదికారుల పాలనలో పరిశుభ్రత అటకెక్కింది అనే విమర్శలు వెలువడుతున్నాయి.వివరాలలోకి వెళితే మండల కేంద్రం సమస్యల సుడి గుండంలో విలయతాండవం చేస్తుందనే చర్చ సాగుతోంది.ఎన్ని రోజులకు ఒకసారి మురికి కాలువల్లో పూడిక తీత పనులు చేస్తారో ఎవరికీ అంతుబట్టని దుస్థితి దాపురించిందనే ఆరోపణలు వెలువడుతున్నాయి.మురికి కాలువల్లో పూడిక తీత లేకపోవడం వల్ల దోమలకు నిలయాలుగా ఏర్పడి దోమలు స్వైర విహారం చేస్తూ కునుకు లేకుండా చేస్తున్నాయనే చర్చ జరుగుతుంది. చెత్తను తీసుకెళ్లే చెత్త బండ్లు గల్లీల్లోకి రాకపోవడం తో ఇండ్లల్లో చెత్త చెదారం గబ్బు కొట్టే పరిస్థితి నెలకొందనీ పలువురు మండి పడుతున్నారు.రోడ్లు శుభ్రం లేక అనేక అవస్థలు వచ్చి పడుతున్నాయనే విమర్శలు ఉన్నాయి.ఊరు పక్కనే పాడు బడిన వ్యవసాయ బావి ఉండడం వల్ల ఆ బావిలోకి మురికి నీరు రావడం, చెత్త చెదారంతో నిండిపోయి క్రుళ్లి ,మురిగి పోవడంతో దుర్వాసనతో పరిసర నివాస ప్రజలు తీవ్ర అస్వస్థతకు గురవుతూ అనారోగ్యపాలవుతు దౌర్భాగ్య స్థితిలో జీవనం కొనసాగిస్తున్నారని పలువురు మండిపడుతున్నారు.పాడు పడిన బావి పూడ్చి వేయాలని లేదా మురికి కాలువల్లో నీరు బావి లోకి వెళ్లకుండా మళ్లించాలని అనేకసార్లు కాలనీ వాసులు అధికారులకు విన్నవించినప్పటికి వారికి చెవి మీద పేను బారినట్లు కూడా లేదంటూ పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అదికారుల పర్యవేక్షణ లేకపోవడం ప్రజలకు శాపంగా మారుతుందనీ పలువురు అవేదన వ్యక్తం చేస్తున్నారు .ఉన్నతాధికారులు అదేశాలకే పరిమితమైనట్లు ఆరోపణలు వస్తున్నాయి.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ బరిలో బిజెపి అభ్యర్థిగా గురవారెడ్డికి అవకాశం



విద్యావేత్త, బిజెపి సీనియర్ నేత ధరం గురవారెడ్డి అధిష్టానం ఆశీస్సులతో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఆశావహుల జాబితాలో ముందంజలో ఉన్నట్లు తెలుస్తోంది. పార్టీ అధిష్టానం ఆదేశానుసారం గెలుపు కోసం వ్యూహ రచనతో ముందుకెళ్తున్నారు. మెదక్, కరీంనగర్, అదిలాబాద్, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల పరిధిలోని 42 మంది ఎమ్మెల్యేలలో 7 బిజెపి ఎమ్మెల్యేలు, 4 ఎంపీలు ప్రాదినిథ్య%శీ% వహిస్తుండడం ఆయనకు కలసి వచ్చే అంశం కాగా, వారు సైతం ధరం గురవారెడ్డికి సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు ప్రచారంలో ఉంది. అలాగే వివాదరహితుడిగా పేరు తెచ్చుకున్న గురవారెడ్డి తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ లో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ లోని అవినీతి అక్రమాలను బహిర్గతం చేయడం పార్టీలో మంచి పేరు తెచ్చి పెట్టింది. అంతేకాకుండా టిసిఏ ఆధ్వర్యంలో గత 10 ఏండ్లుగా వందలాది రాష్ట్ర స్థాయి క్రికెట్ క్రీడా పోటీలు నిర్వహించి లక్షలాది మంది యువతలో మంచి ఫాలోయింగ్ సంపాదించు కోగా, ప్రస్తుతం గ్రాడ్యుయేట్ యువత, ఉద్యోగ, ఉపాధ్యాయుల మద్దతు కోసం తీవ్ర ప్రయత్నం చేస్తున్నారు. అంతేకాకుండా గ్రాడ్యుయేట్ ఓటర్ నమోదులో క్రియాశీలకంగా వ్యవహరించడంతోపాటు ప్రచార కార్యక్రమాన్ని సైతం చేపట్టారు. కాగా బిఆర్ఎస్ ఇమేజ్ రోజురోజుకు దిగజారుతుండడం, కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై వ్యతిరేకత వ్యక్తం అవుతుండడం తనకు పూర్తిగా కలసి వస్తుందని గురువారెడ్డి భావిస్తూ చాప కింద నీరులా తన ప్రచార కార్యక్రమాన్ని ముమ్మరం చేశారు.

# మద్దూర్ మండల కేంద్రంలో పాత కక్ష్యలతో అత్యాయత్నం

మద్దూర్/మేజర్ న్యూస్.: పాత కక్షలతో హత్యాయత్నానికి పాల్పడిన సంఘటన మద్దూరు మండల కేంద్రంలో శనివారం రాత్రి చోటుచేసుకుంది. గ్రామస్తులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన చిలుక సతీష్ చిలుక లచ్చయ్య కుటుంబాల మధ్య గత కొంతకాలంగా గొడవలు ఏర్పడ్డాయి. ఈ గొడవల కారణంగా శనివారం రాత్రి తొమ్మిది గంటల సమయంలో చిలుక సతీష్ తన స్నేహితుడైన దామెర విజయ్ ని బైక్ పై ఎక్కించుకొని బస్టాండ్ సమీపంలో నుండి ఇంటికి వెళ్తున్న క్రమంలో పాత కక్షలు మనసులో పెట్టుకున్న చిలుక లచ్చయ్య,చిలుక రాంబాబు చిలుక రాజు చిలుక పరశురాములు, చిలుక మురళి, చిలుక బాబు, చిలుక ప్రేమ్ కుమార్ చిలుక మురళి, అనే వ్యక్తులు గ్రామంలోని చర్చి సమీపంలోచిలుక సతీష్ బైకును అడ్డగించి తమ వెంట తెచ్చుకున్న ఇనుప రాడ్లు కర్రలతో చిలుక సతీష్ విజయ్ లను విచక్షణ రహితంగా చితకబాదారు. దీంతో సతీష్ విజయ తలలు పగిలి రక్తస్రావంలో పడి ఉండగా స్థానికుల సమాచారం మేరకు కుటుంబ సభ్యులు ఇరువురిని హుటాహుటిన చర్యల ప్రభుత్వ ఆసుపత్రికి



తరలించగా మెరుగైన వైద్యం కోసం సిద్దిపేట ఆసుపత్రికి తరలించారు. సతీష్ కి మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సతీష్ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సతీష్ తండ్రి దశరథం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అత్యాయత్నానికి పాల్పడిన 8 మందిని అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించినట్లు షేక్ మహబూబ్ తెలిపారు.

# ఆపదలో ఉన్నవారికి తన వంతు సాయం చేస్తున్న వెంకట్ గౌడ్

కొల్చారం మేజర్ న్యూస్ : కొల్చారం మండలంలోని అప్పాజీపల్లి గ్రామానికి చెందిన వెంకట్ గౌడ్ (గజిని) నిరుపేదలకు అండగా నిలుస్తూ ఆపద్బాంధవుడులా ఆదుకుంటున్నాడు తనకు తగిన ఆర్థిక సహాయం అందజేస్తున్న అప్పాజీపల్లి గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు, మండల గౌడ సంఘం అధ్యక్షులు, నాయిని సునీత వెంకట్ గౌడ్ (గజిని) . ఆదివారం నాడు అప్పాజీ పల్లి గ్రామానికి చెందిన పిచ్చకుంట్ల లక్ష్మయ్య అంత్యక్రియలకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అప్పాజీపల్లి గ్రామస్తుడైన పిచ్చకుంట్ల లక్ష్మయ్య గత రెండు రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ మెదక్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు ఆరోగ్యం కుదుటపడకపోవడంతో శనివారం హైదరాబాద్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు మృతుడు లక్ష్మయ్య అంత్యక్రియలు ఆదివారం నాడు స్వగ్రామంలో నిర్వహించారు ఆయన



అంత్యక్రియలకు 5000 అందించడం జరిగింది వెంకట్ గౌడ్ తో పాటు టీవీ పోచయ్య, తిమ్మక్క పల్లి నర్సింలు, తదితరు పాల్గొన్నారు

## వ్యాపారుల గల్లా గళ గళ
# ప్రభుత్వం ఖజానా విల విల




సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : బాణసంచా వ్యాపారులు ఇష్టారాజ్యంగా అమ్ముతూ అక్రమాలకు పాల్పడినా ఎవరూ పట్టించుకున్న దాఖలాలు లేవు.వివరాలలోకి వెళితే జిల్లా కేంద్రంలోని పొన్నాల సమీపంలోని ఆటో నగర్ లో వెలసిన టపాసుల దూకాణాల యజమానులు చిరువ్యాపారులకు అమ్మిన వాటికి జీఎస్టీ ఆధారిత బిల్లులు ఇవ్వకుండా తెల్ల పేపర్లపై బిల్లులు ఇస్తూ అక్రమార్జనకు పాల్పడుతూ ప్రభుత్వ ఆదాయానికి భారీ గండికొట్టినా సంబంధిత అధికారులు అటువైపు చూసిన దాఖలాలు లేవని పలువురు తీవ్ర స్థాయిలో ఆరోపిస్తున్నారు.అదికారులు అటు వైపు చూడకుండా పర్యవేక్షణ చేయకపోవడం వల్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.దీపావళి పండుగ రాకతోఆ వ్యాపారుల గల్లా గల గల ప్రభుత్వ ఖజానా విల విల గా మారాయి. దీపావళి పండుగ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతాయో లేదో కానీ బడా వ్యాపారుల జీవితాలు దీపావళి కాంతుల్లా వెలిగిపోతాయనే చర్చ సాగుతోంది.ఇప్పటికైనా వాణిజ్య పన్నుల శాఖ అధికారులు స్పందించి దృష్టి సారిస్తే ప్రభుత్వ ఖజానాకు ఎంతో కొంత మేలు జరుగుతుందనే అభిప్రాయాలు వెలువడుతున్నాయి.

# హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**బీజేపీ మండల పార్టీ ఉపాధ్యక్షులు వడ్లూరి నారాయణ రెడ్డి**



మిరుదొడ్డి, మేజర్ న్యూస్ : అమలుకాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో పూర్తిగా విఫలం అయిందని బీజేపీ మండల పార్టీ ఉపాధ్యక్షులు వడ్లూరి నారాయణ రెడ్డి ఆదివారం రోజున మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.రైతు భరోసా ఇస్తానని ఇంతవరకు అమలు చేయకపోవడం దారుణమని మండిపడ్డారు. రెండు లక్షల వరకు రుణ మాఫీ చేస్తామని చెప్పి ఇంతవరకు పూర్తి స్థాయిలో రుణ మాఫీ చేయక పోవడం ఏమిటని ధ్వజమెత్తారు..వరి ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇస్తానని చెప్పి ఇప్పుడు సన్న రకం వడ్లకే ఇస్తానని చెప్పడం సిగ్గుచేటన్నారు.ఇచ్చిన హామీలను ఇప్పటికైనా అమలు చేసే దిశగా ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



పుల్కల్ మేజర్ న్యూస్బీ ఉమ్మడి మండల పరిధిలో కొత్త మండల్ చౌటకూర్ మండల కేంద్రంలో గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన జరిగింది పుల్కల్ ఎస్సై కథనం ప్రకారం చౌటకూర్ గ్రామ శివారులోని ఎన్హెచ్ 161 పైన చౌటుకూరు బ్రిడ్జి వద్ద 23/10/బుధవారం నాడు రాత్రి 8 గంటల సమయంలో ఒక గుర్తు తెలియని వ్యక్తి వయసు 30 సంవత్సరాలు ఇతడిని ఏదో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడం వల్ల తలకు తీవ్రమైన గాయమై రక్తస్రావం జరిగింది ఇతడిని వెంటనే సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ఇతను చికిత్స పొందుతూ శనివారం రాత్రి 7:30 గంటలకు చనిపోవడం జరిగినదని పుల్కల్ ఎస్సై పాటిల్ క్రాంతి కుమార్ తెలిపారు. ఎవరైనా ఇతన్ని గుర్తు పట్టినట్టు అయితే పుల్కల్ పోలీస్ వారికి సమాచారం అందించాల్సిందిగ ఎస్సై తెలిపారు .

# ప్రజా సేవలో పడమటి అనంత్ రెడ్డి

● కరోనా సమయంలో ఇంటింటికీ కూరగాయలు పంపిణీ ● ఏ కష్టమొచ్చినా రైతన్నలకు ఆరికంగా అండంగా
● బతకమ్మ పండుగ నేపథ్యంలో ఆడపడుచులకు చీరల పంపిణీ




కొండాపూర్ (మేజర్ న్యూస్): అతడిది కనీసం నాలుగు పదులు కూడా దాటని కూడా వయసు. కుటుంబ నేపథ్యం కూడా రాజకీయంగా , ఆర్థికంగా అంతంత మాత్రమే. అయినా పేద ప్రజలకు సేవ చేయాలనే సంకల్పం ముందు ఇవేవి పని చేయలేదు. గ్రామంలో అన్ని వర్గాల ప్రజలకు చేయూతనందిస్తూ సాద్యమైనంత వరకు ఉన్న కాడికి సేవ చేస్తూ ప్రజా సేవలో ఏ ప్రజా ప్రతినిదులకు కూడా సాద్యం కానీ రీతిలో గత 8 సంవత్సరాలుగా ప్రజలకు సహాయ సహాకారాలు అందిస్తూనే ఉన్నాడు. ఇదే కాకుండా రైతన్నలకు సైతం ఏ కష్టం వచ్చిన ఆర్థికంగా అన్ని రకాలుగా ఆదుకుంటూ నిరంతరం సమాజ అభివృద్ధికి పాటు పడుతున్న మండల పరిదిలోని గుంతపల్లి గ్రామానికి చెందిన యువ నాయకుడు పడమటి అనంత్ రెడ్డి.. నేడు ఆయన పుట్టిన రోజు సందర్భంగా ప్రత్యేక కథనం. ముందుగా తన స్వంత గ్రామంతోనే ప్రారంభం. పేదలకు సేవ చేయాలనే లక్ష్యంగా కదిలిన ముందుకు కదిలిన అనంత్రెడ్డి ముందుగా తన గ్రామంలోనే ప్రారంభించారు. తన స్వంత గ్రామమైన గిర్మాపూర్లో గల ప్రతి ఒక్క వృద్దుడికి చేతి కర్రలను పంపిణీ చేశాడు. ఇదే కాకుండా గ్రామంలో రాత్రి వేళలో విద్యుత్ దీపాలు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటుండడంతో తన స్వంత డబ్బులతో వీది దీపాలను ఏర్పాటు చేశాడు. ఇలా ప్రారంభమైన అనంత్రెడ్డి సేవలు తదితర కాలంలో మల్లెపల్లి, చెర్ల గోపులారం వరకు చేరింది. తదనంతరం మండలంలోని ప్రతి గ్రామంలో కూడా ఏదో ఒక విదంగా తన సమాజ సేవను కొనసాగిస్తూనే ఉన్నాడు.

**కరోనాలో ఇంటింటికి కూరగాయలు పంపిణీ :** కరోనా సమయంలో ప్రజలు బయటకు రాకూడదని ప్రభుత్వాలు లాక్ డౌన్ విదించిన నేపథ్యంలో గ్రామ ప్రజలకు నెలకు సరిపడ సరుకులతో పాటు వారం రోజులకు ఒక సారి కూరగాయలను పంపిణీ చేశాడు. ఇదే కాకుండా ప్రతి ఇంటికి కోడి గుడ్లు, చికెన్ కూడా పంపిణీ చేశాడు. ఇదే కాకుండా గ్రామంలో మహిళలకు ఉపాది నిమిత్తం గెదెలను కొనిచ్చాడు.ఆ గ్రామంలో ఉన్నత విద్యను అభ్యసించేందుకు పాఠశాల లేదు. దీంతో ఇతర గ్రామమైన మల్లెపల్లికి చదువుకునేందుకు వెళ్ళే పిల్లల కోసం సైకిళ్ళను పంపిణీ చేశాడు. గుంతపల్లి మాత్రమే కాకుండా ఆదే గ్రామంలో పాఠశాల లేక ఇతర గ్రామాలలోకి చదువుకునేందుకు వెళ్తున్న మండలంలోని ప్రతి విద్యార్థికి సైకిల్ను పంపిణీ చేశాడు.

**పండుగలకు సైతం :** వినాయక చవితి, దసరా పండుగల సమయంలో య-ంవతకు తనకు తోచిన మేరకు సహాయం చేస్తుంటాడు. వినాయక చవితి



నేపథ్యంలో ప్రతి గ్రామంలో ప్రతిష్టించిన వినాయకుడికి , దసరా సమయంలో దుర్గామాతను ప్రతిష్టించిన నిర్వహాకులకు ఆర్థికంగా సహాయం చేస్తున్నాడు. దీంతో పాటు ఇటీవలే పిడుగుపాటుకు గురై రెండు ఎడ్లు చనిపోవడంతో ఆ రైతుకు, గతంలో గంగారంలో ఏదో విష పురుగు కాటేసి ఎద్దు గెదె మరణించడంతో ఆ రైతుకు కూడా ఆర్థికంగా ఆదుకుంటునే ఉన్నాడు. అదే విదంగా ఎవరైనా ఆసుపత్రిలో ఉన్నా,కష్టాలలో ఉన్న నేనున్నా అంటూ ముందుకు వస్తూ ఊహించని రీతిలో ఆర్థికంగా సహాయాన్ని అందిస్తూన్న అనంత్ రెడ్డి కి పాఠకుల తరపున సూర్య సలాం కొడుతుంది.

## గుర్తు తెలియని వారికి బ్యాంకు వివరాలు ఇవ్వరాదు : సిపి .అనురాధ

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : సైబర్ నేరాల పట్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సిపి అనురాధ ఆదివారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గుర్తు తెలియని వారికి బ్యాంక్ అకౌంట్ వివరాలు ఇవ్వరాదనీ సూచించారు. అమాయక ప్రజలకు లేనిపోని కట్టు కథలు చెప్పి కొద్ది మొత్తంలో డబ్బులు ఇచ్చి అకౌంట్లో డబ్బులు ట్రాన్జక్షన్ చేస్తే రెండు నుండి ఐదు పర్సెంట్ డబ్బులు ఎక్కువ వస్తాయని చెప్పి బ్యాంకు అకౌంట్లు ఓపెన్ చేయించి, ఓపెన్ చేయించిన తర్వాత కొన్ని డబ్బులు ఇచ్చి, ఆ బ్యాంకు కు సంబంధించిన అకౌంట్లకు పాస్ బుక్కులు, అకౌంట్ నెంబర్లు మరియు బ్యాంకు ఎకౌంటుకు కనెక్ట్ ఉన్న సిమ్ కార్డ్ తీసుకొని వెళ్లి సైబర్ నేరగాళ్లు ఈ అకౌంట్ నెంబర్లు సైబర్ నేరాలు చేయడానికి ఉపయోగించుకుంటున్నారనీ అన్నారు. సైబర్ నేరగాళ్లు అకౌంట్ లోకి పెద్ద మొత్తంలో డబ్బులు ట్రాన్స్ఫర్ చేయడం మరియు విత్ డ్రా చేసుకోవడం జరుగుతుందన్నారు. బ్యాంక్ అకౌంటు సిమ్ కార్డ్ ఇచ్చిన యువకులు అమాయక ప్రజలు పోలీసు కేసులలో ఇరుక్కుంటున్నారనీ తెలిపారు. బ్యాంకు అకౌంట్లు కమిషన్ ఇప్పిస్తామని అడిగినా మాయ మాటలు చెప్పి మిమ్మల్ని నమ్మించే ప్రయత్నం చేసే వారిపై అప్రమత్తంగా ఉండాలన్నారు.



మోసపూరిత మాటలు చెప్పే వ్యక్తులు గ్రామాలలో కానీ పట్టణాలలో కానీ దగ్గరికి వచ్చి బ్యాంకు అకౌంట్ కానీ, సిమ్ కార్డు ఎవరైనా అడిగితే వెంటనే డయల్ 100 కాల్ చేసి తెలుపాలని లేదా సిద్ధిపేట పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100, సంబంధిత పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని అన్నారు.

## పేదల బతుకులతో రాజకీయాలు చేయొద్దు

జిన్నారం మేజర్ న్యూస్:పేదల బతుకులతో రాజకీయాలు చేయవద్దంటూ రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి అన్నారు. ఆదివారం బొల్లారం మున్సిపాలిటీ కొత్త బస్టాండ్ ప్రాంగణంలో పేద ప్రజలకు మద్దతుగా మాజీ ఎంపీటీసీ కృష్ణంరాజు, మాజీ వార్డు సభ్యుడు టి. భాస్కర్, చేపట్టిన నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపారు.ఈ మేరకు పేద ప్రజలు ధైర్యంగా ఉండాలని భరోసా కల్పిస్తూ దీక్షకు దిగిన నాయకులను మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పి.జైపాల్ రెడ్డితో కలిసి నిమ్మరసం తాగించి విరమింపచేశారు.అనంతరం వి.వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... గత వారం రోజులుగా మునిసిపాలిటీలో హైడ్రా భయం తో పేద ప్రజలు తమ గృహాలను కోల్పోతామేమోనని భయాందోళన చెందుతున్నారు.మార్కింగ్ చేసిన గృహాలు హైడ్రా కూల్చివేస్తుందేమోనని ఆందోళన వ్యక్తం చేస్తూ ఈ క్రమంలోనే దీక్షకు దిగారని స్పష్టం చేశారు.బతుకుదెరువు నిమిత్తం 30 సంవత్సరాల క్రితమే వచ్చి నివసిస్తున్న పేదలకు తమను సంపూర్ణంగా అండగా ఉంటామన్నారు.ఎవరు ఎన్ని జిమ్మిక్కులు చేసిన పేద ప్రజలకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకోమన్నారు.అవసరమైతే న్యాయబద్ధంగా పోరాడటానికి కూడా సిద్ధమన్నారు.స్థానిక బీఆర్ఎస్ నాయకులు పేద ప్రజలకు చేస్తున్న అన్యాయాలను ప్రతి ఒక్కరు గమనిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే పేదల బ్రతుకులతో ఆడుకోవాలని చూస్తున్నారని మండిపడ్డారు.రాజకీయాలు చేసుకోవాలంటే చాలా విషయాలు ఉన్నాయన్నారు.కానీ పేదల బతుకులు అడ్డంగా పెట్టుకొని రాజకీయాలు చేస్తే సహించేది లేదన్నారు.దీక్షలో పాల్గొన్న నాయకులకు పేదలకు నియోజకవర్గ ఇన్చార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ ఫోన్లో మాట్లాడి భరోసా కల్పించారు.మంత్రులతో మాట్లాడి హైడ్రా రాకుండా చూస్తామని తెలిపారు. వారి సూచన మేరకు స్థానిక నాయకులు ఇచ్చిన నిమ్మరసాన్ని స్వీకరించి దీక్షను విరమించారు. ఏ ఒక్కరికి ఎటువంటి నష్టం జరగకుండా చూస్తామని స్థానిక నాయకులు భరోసా కల్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు గోపాలమ్మ, నాయకులు అబ్దుల్ బషీర్,

## నేడు దామోదర రాజనర్సింహ రాక



రేగోడు సూర్య మేజర్ న్యూస్: నేడు సోమవారం వైద్య ఆరోగ్య సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వస్తున్నారని ఆదివారం రేగోడు మండల మాజీ జెడ్పిటిసి యాదగిరి తెలిపారు. ఆయన మాట్లాడుతూ బోరంచ లో లిఫ్ట్ ఇరిగేషన్ పనులు మరియు మండలంలోని లింగంపల్లి రైతు వేదిక వద్ద రేగోడు, మర్పల్లి, చౌదర్ పల్లి,కొత్వాల్ పల్లి చెరువులలో సాగు నీళ్లు నింపడానికి శంకుస్థాపన పనులు ప్రారంభోత్సవం చేయడం జరుగుతుందని,మండల ప్రజలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ జడ్పీటీసీ పేర్కొన్నారు.

### కె జె ఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి సమక్షంలో బిజెపిలో చేరిన మహిళలు




జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని చర్చి బస్తికి చెందిన వాసవి టీం సభ్యులు మున్సిపల్ శాఖ బిజెపి అధ్యక్షుడు ఆనంద్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం బిజెపి పార్టీలో చేరారు.ఈ మేరకు జరిగిన కార్యక్రమంలో ఆనంద్ కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు టి.రవీందర్ రెడ్డిలు మహిళలకు బిజెపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## పెద్దాయన ఆరోగ్యం ఎలా ఉంది

### ప్రభుత్వాసుపత్రికి సందర్శించిన మంత్రి దామోదర



అందోల్ మేజర్ న్యూస్ : పెద్దాయన ఆరోగ్యం ఎలా ఉంది? ఆసుపత్రిలో వైద్యం ఎలా అందుతుంది? డాక్టర్లు బాగా చూసుకుంటున్నారా అంటూ ఓ వృద్ధుడికి రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పలకరించారు. ఆదివారం జోగిపేట పట్టణానికి వచ్చిన ఆయన స్థానిక వంద పడకల ఆసుపత్రిలో ఆకస్మికంగా సందర్శించి రోగులకు వైద్యంపై ఆరాతీశారు. ఆసుపత్రిలో ఏలాంటి సౌకర్యాలు ఉన్నాయో, ఆసుపత్రికి ఏమైనా వైద్య పరికరాలు అవసరం ఉన్నాయా అంటూ డాక్టర్ నాని ని అడిగి తెలుసుకున్నారు. రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, నాణ్యమైన వైద్యం అందించాలని అయన సూచించారు. ఆసుపత్రిలో ఇటీవల వేసిన సిసి రోడ్లను పరిశీలించారు.ఆయన వెంట ఆర్డీవో పాండు ఉన్నారు.

### రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి

### నిరాహార దీక్ష విరమణ



మాజీ ఎంపీటీసీ కృష్ణంరాజు, మాజీ వార్డ్ మెంబర్ టి.భాస్కర్, వరాల రాములు, దీనానాథ్, లకన్ సింగ్, మహిళలు, కార్యకర్తలు, పేద ప్రజలు పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా 76 ట్రామా సెంటర్లు

- కులగణనతో అన్ని వర్గాలకు సముచిత న్యాయం
- అందోల్ కి 3500 ఇందిరమ్మ ఇళ్ల
- జోగిపేటకు నర్సింగ్ కళాశాల
- వ్యాపారపరంగా జోగిపేటకు పూర్వ వైభవం తీసుకొస్తా
- రాష్ట్ర వైద్యా ఆరోగ్య శాఖ మంత్రి సీ.దామోదర



అందోల్ మేజర్ న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా సుమారుగా 76 ట్రామా సెంటర్లను ఏర్పాటు చేస్తామని రాష్ట్ర వైద్యా ఆరోగ్య శాఖ మంత్రి సీ.దామోదర రాజనర్సింహ తెలిపారు.ఆదివారం జోగిపేటలోని శ్రీరామ ఫంక్షన్ హాల్లో జోగిపేట మార్కెట్ కమిటీ నూతన పాల్గవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ సురేష్ షేట్కార్, మంత్రి దామోదర్, మార్కెటింగ్ అధికారుల సమక్షంలో పాలకవర్గం సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ట్రామా సెంటర్ల ద్వారా గాయపడిన వారిని ప్రాణాపాయం నుంచి కాపాడుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు.జాతీయ రహదారులపై ప్రమాదవశాత్తు ప్రమాదాలు జరిగినప్పుడు గాయపడిన వారిని కాపాడుకునేందుకు ప్రతి 30 కిలో మీటర్ల దూరంలో ఏమర్జెన్సీ కింద ట్రామా సెంటర్లను ఏర్పాటు చేయ-ంబోతున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పార్టీలకు అతీతంగా అర్హులకు సంక్షేమ పథకాలు అందిస్తుందని, దీపావళి పండుగ కానుకగా ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లను ఇంచేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని ఆయన అన్నారు. ఇళ్లు, జాగాలు లేని నిరుపేదలకు పార్టీలకు అతీతంగా అర్హులైన వారందరికి ఇందిరమ్మ పథకం ద్వారా ఇండ్లను అందజేస్తామని ఆయన తెలిపారు. అందోలు నియోజకవర్గ వ్యాప్తంగా 38700 మంది రైతులకు రుణమాఫీ జరిగిందని, మరో 2 వేల మందికి రూ.425 కోట్లు రుణమాఫీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. సింగూరు కాలువకు రూ.168 కోట్లతో సిమెంట్ క్రాంకిట్ లైనింగ్ను ఏర్పాటు చేసేందుకు నిధులు మంజూరయ్యాయని, త్వరలో పనులు ప్రారంభమవుతాయన్నారు. సింగూరును పర్యాటక రంగంగా తీర్చిదిద్దుతామని, దీని ద్వారా వందల కుటుంబాలు వ్యాపార పరంగా అభివృద్ధి చెందుతాయన్నారు. సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా కులగణన ను ప్రభుత్వం చేయబోతుందని, దీని ద్వారా అన్ని కులాలకు సముచిత న్యాయం జరుగుతందన్నారు. కాంగ్రెస్ పార్టీ జాబ్ క్యాలెండర్ ను ప్రకటించి, ఆ మాటాకు కట్టుబడి నోటిఫికేషన్లు వేసి ఉద్యోగాలను కల్పిస్తున్నామన్నారు. ఏ నాయకుడికైనా ప్రాంతీయ అభిమానం ఉండాలని, నా ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివద్ధి పరిచేందుకు నా ప్రయత్నం ఉంటుందన్నారు. జోగిపేటను వ్యాపారపరంగా పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు రూ.80 కోట్లతో అజ్జమర్రి నుంచి జోగిపేట వరకు రోడ్డును ఏర్పాటు పనులు కొనసాగుతున్నాయన్నారు. జేఎన్టీయూ, పాలిటెక్నిక్, పీజీ కళాశాలలు ఉన్నాయని, ప్రస్తుతం అందోలులో 60 సీట్లతో నర్సింగ్ కళాశాల మంజూరైందని, నవంబర్, డిసెంబర్లలో అడ్మిషన్లు జరుగుతున్నాయన్నారు. జోగిపేటలో 150 పడకల ప్రభుత్వాసుపత్రి, వట్పల్లికి 30 పడకల ప్రభుత్వాసుపత్రి మంజూరైందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థులను గెలుపించుకొవాలని ఆయన అన్నారు. జోగిపేట వ్యవసాయ మార్కెట్ను అన్ని విధాలుగా అభివృద్ధి దిశగా పాలకవర్గం ముందుకు సాగాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ సురేష్ షేట్కార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, వీరశైవలింగాయత్ రాష్ట్ర అధ్యక్షుడు సంగమేశ్వర్, ప్రముఖ న్యాయవాది, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్ కృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, కౌన్సిలర్లు ఎస్.సురేందర్గౌడ్, ఆకుల చిట్టిబాబు, డాకూరి శంకర్, దుర్గేష్, చందర్ నాయక్, పీసీసీ సభ్యుడు కిషన్, మండల పార్టీ అధ్యక్షులు శివరాజ్, శేషారెడ్డి, రమేష్ జ్యోషి, నిమ్మ రమేష్, దిగంబర్రావు, దశరథ్, సతీష్, మాజీ ఎంపీటీసీలు డీజీ.వెంకటేశం, మన్నె నరేందర్, మాజీ వార్డు మెంబర్ పి.ప్రవీణ్కుమార్లతో పాటు నాయకులు అల్లే శ్రీకాంత్, అక్బర్, ఖాజా, సైలాన్, మధు, రాజశేఖర్లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సదర్ ఉత్సవాలకు తరలిన యాదవులు




మద్దూరు మేజర్ న్యూస్ : హైదరాబాదులోని ఎన్టీఆర్ స్టేడియంలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో జరుగుతున్న సదరు ఉత్సవాలకు యాదవ సంఘం నాయకులు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా జనగామ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చెట్కూరి కమలాకర్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం హైదరాబాదులో ఘనంగా జరిగే సదర్ ఉత్సవాలకు నియోజకవర్గంలోని మద్దూర్ ఉమ్మడి మండలం నుండి వివిధ మండలాల నుంచి జనగామ జిల్లా కేంద్రంలో నుంచి యాదవ సంఘం సభ్యులు యాదవ కుల సభ్యులు భారీ సంఖ్యలో తరలి వెళ్లడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ బనుక శివరాజు యాదవ్ మొట్ట యాదయ్య యాదవ్ నేరబోయిన సత్య తాటికొండ వెంకటేష్ అల్లం రాజ్ కుమార్ బాలరాజు యాదవ్ సాగర్ గౌడ్ శ్రీనివాస్ యాదవ్ కుల సంఘం నాయకులు తదితరులు తరలి వెళ్లారు.

## జోగిపేటలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 1 కె రన్




అందోల్ మేజర్ న్యూస్ : జోగిపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం 1 కె రన్ నిర్వహించారు. ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్యాన్సర్ అవగాహన వారోత్సవాలలో భాగంగా స్థానిక స్టేడియం గ్రౌండ్ నుంచి కార్యక్రమాన్ని అంబేద్కర్ విగ్రహం మీదుగా కొనసాగించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా కార్యదర్శిలు డాక్టర్ కె .అనంతరెడ్డి, ఆకుల రాంబాబు, పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు ఆకుల మానయ్య, లయన్స్ క్లబ్ పట్టణ అధ్యక్షులు అల్లే శ్రీకాంత్, కోశాధికారి జి. సంతోష్, మండల విద్యాధికారి బండి కృష్ణ, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు ప్రేమ్ కుమార్, లెక్చరర్లు ఉపాధ్యాయులు వెంకటేశం, విట్టల్, త్రినాధరావు, నవీన్, కుమారస్వామి, నాగరాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బాణాసంచా విక్రయాలకు అనుమతి తప్పనిసరి : సిపి అనురాధ

- దీపావళికి భద్రతా ప్రమాణాలు పాటించాలి - ప్రజల క్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని నిబంధనలు పాటించాలి
- దీపావళిని ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలి - ప్రజల ప్రాణాలతో చెలగాటమాడరాదు

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్.....జిల్లా పట్టణ పరిసర ప్రాంత పరిధిలోని ఆయా గ్రామాలలో ఎలాంటి అనుమతులు లేకుండా బాణాసంచా దుకాణాలను ఏర్పాటు చేయరాదని సిపి అనురాధ ఆదివారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సరైన భద్రతా ప్రమాణాలు లేకుండా దుకాణాలు ఏర్పాటు చేయరాదన్నారు.అనుమతులు లేకుండా విక్రయాలు జరిపిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.దీపావళిని పురస్కరించుకుని బాణాసంచా విక్రయదారులపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా విక్రయాలు జరిపితే చట్టప్రకారం వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.తాత్కాలికంగా షాపులు ఏర్పాటు చేసుకునే షాప్ లో యజమానులు సంబంధిత ఏసిపి, ద్వారా తప్పకుండా పర్మిషన్ తీసుకోవాలని సూచించారు. షాపుల వద్ద ఎలాంటి ప్రమాదం జరగకుండా అన్ని రకాల సేఫ్టీ మెజర్స్ తీసుకోవాలని. బాణాసంచా దుకాణాలతో ప్రజలకు ఏదైనా ఇబ్బందికరంగా ఉంటే వెంటనే డయల్ 100, సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 కు కాల్ చేసి వివరాలు తెలపాలని సూచించారు.



# ఘనంగా నూతన గృహప్రవేశం



సంగారెడ్డి మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని గంగా నర్సరీ ఐసి మోహన్ నూతన గృహప్రవేశం ఘనంగా నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో గంగా నర్సరీ యాజమని నూతన గృహప్రవేశ ప్రారంభోత్సవంలో వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా, మాజీ కేంద్ర హెూం మంత్రి విద్యాసాగర్ రావ్, టిజిఐఐసి. చైర్మన్ నిర్మలజగ్గారెడ్డి, ఎంపి. సురేష్ షెట్కార్,సినీ హీరోలు శ్రీకాంత్, శివాజీరాజా, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, ఎమ్మెల్సీ కోదండరాం, మాజీ ఎమ్మెల్సీ. ఎగ్గే మల్లేశం,డిసిసిబి. వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, టి పి సి సి కార్యదర్శులు ఆంజనేయులు, తోపాజి అనంతకిషన్ మరియు సంగారెడ్డి పట్టణ ప్రముఖులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉమ్మడి మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన

## మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

తూప్రాన్ మేజర్ న్యూస్: ఉమ్మడి మండలంలోని రైతుల అభివృద్ధి కాంగ్రెస్ లక్ష్యమని సన్నధాన్యం కు ప్రభుత్వం క్వింటాలకు 500 రూపాయలు అదనంగా ఇస్తామని మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి తెలిపారు తూప్రాన్ మనోహరాబాద్ కేంద్రాలలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను పిఎసిఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని రైతులు కొనుగోలు కేంద్రాలు వినియోగించుకోవాలి అని సిద్ధిపేట డిసిసిబి చైర్మన్ గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నర్సారెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం 500 బోనస్ నిన్న క్యాబినెట్ లో ప్రకటించడం తో రైతుకు సంతోషంగా ఉన్నారని తెలిపారు.కొనుగోలు కేంద్రాలు ద్వారా రైతుకు మంచి మద్దతు ధర కు ధాన్యం అమ్మకాలు చేసుకొని వెంటనే రైతు ఖాతాలో డబ్బులు వేస్తుందని తెలిపారు గ్రేడ్ ఏ రకం 2320 రూపాయలు గ్రేడ్ బీ రకము 2300 రూపాయలు సన్నధాన్యం 28 వందల రూపాయలు చొప్పున కొనుగోలు చేస్తామని చెప్పారు.పాక్స్ చైర్మన్ మెట్టు బాలకృష్ణ రెడ్డి మున్సిపల్



చైర్ పర్సన్ మానుల జ్యోతి కృష్ణ, మాట్లాడుతూ దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలు వినిగించుకుని లబ్ధి పొందాలని కోరారు.ప్రాథమిక వ్యవసాయ కేంద్రం ద్వారా రైతులు రుణాలు కూడా పొందొచ్చు అని దీర్ఘ స్వల్పకాలిక రుణాలు ఇస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ సుభాష్ గౌడ్,పాక్స్ డైరెక్టర్ జావేద్ పాషా మనోహరాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లారెడ్డి,నాయకులు శ్రీనివాస్ గౌడ్,మద్దూరి నాగరాజు,శ్రీహరి,బిక్షపతి,రమేష్,వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు. తూప్రాన్ పిఎసిఎస్ ద్వారా కొనుగోలు కేంద్రాన్ని మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో పి ఎస్ సి హెచ్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి మున్సిపల్ కౌన్సిలర్లు రవీందర్ రెడ్డి, రవి, పిఎసిఎస్ సెక్రటరీ దినేష్, రాజు, జింక మల్లేశం, తదితరులు పాల్గొన్నారు,

# గోపూజ సకల దేవతారాధనతో సమానం : నర్సారెడ్డి భూపతిరెడ్డి







దుండిగల్ మేజర్ న్యూస్ : గోమాతను పూజిస్తే సనల దేవతలను ఆరాధించినట్లేనని, గోమాత హిందూ ధర్మ ప్రతీక అని నర్సారెడ్డి భూపతిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా, మాజీ పార్లమెంట్ సభ్యులు అంజన్ కుమార్ యాదవ్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సదర్, గోపూజ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులతో కలిసి టీపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యాదవ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సమైక్యతకు ప్రతీక యాదవ సదర్ సమ్మేళనం : పోతుల వినోద్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: సమైక్యతకు ప్రతీక యాదవ సదర్ సమ్మేళనమని కాంగ్రెస్ పార్టీ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్ అన్నారు. ఆదివారం నగరం లోని ఎన్టీఆర్ స్టేడియం వద్ద పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎంపీ మందడి అంజన్ కుమార్ యాదవ్, రాజ్యసభ సభ్యు డు మందడి అనిల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యం లో నిర్వహించిన ఈ సదర్ సమ్మేళనానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు హాజరైనారు. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్ తన అనుచరులతో హాజరై, అందంగా ముస్తాబు చేసుకుని సదర్ సమ్మేళనానికి తీసుకుని వచ్చిన దున్నపోతుల విన్యాసాలను తిలకించారు. ఈ సందర్భంగా ఆయన, యాదవ కులసోదరులను కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

# తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక







TELANGANA KABADDI ASSOCIATION ELECTIONS - 2024

నిజాంపేట్ మేజర్ న్యూస్ : హైదరాబాద్ లో తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం ఆదివారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో వివిధ జిల్లాలకు సంబంధించిన సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగినటువంటి కార్యక్రమంలో తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని కూడా ఎన్నుకున్నారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి జగన్మోహన్ వ్యవహరించగా ఇండియన్ ఒలింపిక్ సంఘం ఏ కె ఎఫ్ ఐ సభ్యులు అబ్జర్వర్ లుగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా కాసాని వీరేష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా మహేందర్ రెడ్డి, కోశాధికారిగా రవి, ఇతర కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షునిగా ఎన్నుకోబడిన కాసాని వీరేశ్ ముదిరాజ్ మాట్లాడుతూ తనను అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామీణ క్రీడ అయినటువంటి కబడ్డీకి తను సేవ చేసే అదృష్టాన్ని కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# కంచనపల్లి రవికాంత్ 'నానీ కిరణాలు' కవితాసంపుటి ఆవిష్కరణ



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : కంచనపల్లి రవికాంత్ రచించిన తొలి కవితాసంపుటి 'నానీ కిరణాలు'పుస్తకావిష్కరణ రవీంద్రభారతిలో సందడిగా సాగింది. పుస్తకాన్ని ముఖ్యఅతిథిగా హాజరైన తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ వీసీ ఆచార్య డాక్టర్ ఎన్.గోపీ ఆవిష్కరించారు.డా.ఎస్.రఘు(ఓయూ)సభకు అధ్యక్షత వహించారు. వీసీ ఆచార్య సూర్యాధనుంజయ్(వీరనారి చాకలి ఐలమ్మ విశ్వవిద్యాలయం), పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ జి.శ్యాంప్రసాద్ లాల్, కవి తగుళ్ళ గోపాల్, డా.తండ హరీష్‌గౌడ్ అతిథులుగా హాజరయ్యారు. రవికాంత్ నానీల నిండా కవిత్వముందని వ్యగ్యం అతని వ్యక్తిత్వంలో భాగమని ఆచార్య ఎన్.గోపీ పేర్కొన్నారు.సహజమైన సౌందర్యదృష్టి,లోకానుభవం,మానవత, సామాజికత, ఆర్ద్రత ఈ కవిత్వం నిండా ఉందని, గొప్పకవిగా రాణించే భవిష్యత్తు ఉందని కవి కంచనపల్లి రవికాంత్‌ను ఆచార్య డా.ఎన్.గోపీ అభినందించారు.చిక్కటి భావుకత,చక్కటి ఊహ,ప్రేమ,గత జ్ఞాపకాల తియ్యదనం, శ బ్ద చమత్కారం కంచనపల్లి కవిత్వం నిండా ఉందని సభకు అధ్యక్షత వహించిన డా.రఘు పేర్కొన్నారు.డా.సూర్యాధనుంజయ్ మాట్లాడుతూ ఈ తొలి కవిత్వపుస్తకంలో మంచి కవితలు ఉన్నాయని ప్రశంసించారు.'అబలల క న్నీటి కాల్వలు..వాటి ముందు సముద్రాలు ఏపాటి 'అనే కవిత ఆర్ద్రంగా ఉందన్నారు. కవి హృదయం ఈ కవిత్వంలో పరిచుకుని ఉన్నదని అన్నారు.'ఆకాశంలో సగం ఆమె , నిజానికి రెండు సగాలు అతడే 'అని కవి చమత్కరించడం గొప్పగా ఉందన్నారు.ఎంపీటీసీ,జెడ్‌పీటీసీ,సర్పంచులు అందరూ కూడా మహిళలు అధికారంలో ఉన్నప్పుడు మహిళాప్రజాప్రతినిధుల భర్తలు అధికారం చెలాయించడం బాధాకరమని ,అభ్యంతరకరమని సూర్యాధనుంజయ్ పేర్కొన్నారు. ఈ ధోరణి మారాలని అన్నారు.ఈపుస్తకాన్ని కవి తన తల్లిదండ్రులు కంచనపల్లి కనకాచారి–జయలక్ష్మిలకు అంకితమివ్వడం విశేషం.కార్యక్రమంలో జయలక్ష్మి(కవి మాతృమూర్తి),విజయశ్రీ(కవి సతీమణి),వివేక్–నికిత,వికాస్‌లు పాల్గొన్నారు.ఓయూ విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# ఆయుర్వేద ఇన్నోవేషన్ ఫర్ గ్లోబల్ హెల్త్‌నినాదంతో ఆయుర్వేదం ప్రచారం

## అవగాహన కొరకు వాక్ ఫర్ ఆయుర్వేద




హైదరాబాద్ ,మేజర్ న్యూస్: తొమ్మిదవ ఆయుర్వేద దినోత్సవ ఉత్సవాలలో భాగంగా ఆదివారం ఆయుష్ మంత్రిత్వ శాఖ సిసిఆర్ఎస్ కి చెందిన నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ మెడికల్ హెరిటేజ్ ఆయుర్వేద ఇన్నోవేషన్ ఫర్ గ్లోబల్ హెల్త్ అనే నినాదంతో ఆయుర్వేదం ప్రచారం, అవగాహన కొరకు వాక్ ఫర్ ఆయుర్వేద కార్యక్రమం నిర్వహించడం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ జిపి ప్రసాద్ ఉదయం 7: 30 గంటలకు రెవెన్యూ బోర్డ్ కాలనిలోని కార్యాలయం నుండి ప్రారంభించడం జరిగినది. కాలనీవాసుల సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సంస్థసిబ్బంది, కాలనిలోని యువకులు సినీయర్ సిటిజెన్స్ యువతులు గృాఎహిణి లు ఉత్సాహంగా పాల్గొని ర్యాలీ నిర్వహించారు. ఆయుర్వేద ప్రచారం, అవగాహన కొరకు వివిధ స్లొగన్స్ తో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని సఫలీకృాఎతం చేసిన ప్రతి ఒక్కరికి సంస్థ తరఫున సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ జిపి ప్రసాద్ ధన్యవాదాలు తెలిపారు.



కాప్రా,మేజర్ న్యూస్..మీర్ పేట్ హెచ్ బికాలనీ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ కాలనీ దళిత సంక్షేమ సంఘం అధ్వర్యంలో ప్రతి అదివారం నిర్వహించే అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమానికి స్థానిక కార్పోరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ ముఖ్య అతిధిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ కాలనీలో నివాసముండే నిరుపేద కుటుంభానికి చెందిన మద్దూరు సురేష్ అకాల మరణం చెందడంతో అతని పెద్ద కుమార్తె వెన్నెల పేరు మీద పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ చేసిన 20వేల డిపాజిట్ పత్రాన్ని కుటుంభసభ్యులకు ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంక్షేమ సంఘం నాయకులు రమేష్,సోములు,అజయ్,కనకచంద్ర,యాదగిరి,జానీ,దేవా,దయానంద్,ఎల్లేష్, సురేష్ తదితరులు పాల్గోన్నారు.

# జీజీ ఇంజనీరింగ్ లిమిటెడ్ ఆర్థిక ఫలితాలను ప్రకటించింది

## హెచ్ఐఎఫ్‌వైలో 90% ఆదాయ వృద్ధి

GG ENGINEERING LIMITED

హైదరాబాద్ మేజర్ న్యూస్: జీ జీ ఇంజనీరింగ్ లిమిటెడ్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ స్ట్రక్చరల్ స్టీల్, ఇంజనీరింగ్ ఉత్పత్తుల పరిశ్రమలో ప్రముఖ, 2024 అక్టోబర్ 23న జరిగిన బోర్డ్ సమావేశంలో 30 సెప్టెంబర్ 2024 న ముగిసిన క్వార్టర్, అర్ధ సంవత్సరానికి సంబంధించి అణువివరాల ఆర్థిక ఫలితాలను ఆమోదించింది.2024 సెప్టెంబర్ 30 న ముగిసిన క్వార్టర్లో, కార్యకలాపాల ద్వారా ఆదాయం క్యూ2ఎఫ్ వై24లో రూ. 7324.12 లక్షల నుంచి. 25 లో రూ. 10570.96 లక్షలకు 44.33% పెరిగింది. ఈబిఐ టిడిఏ 1028.75% పెరిగి, క్యూ 2 ఎఫ్ వై 24లో రూ.126.57 లక్షల నుంచి క్యూ2ఎఫ్ వై 25లో రూ. 1428.66 లక్షలకు చేరింది.ఈబిఐ టిడిఏ మార్జిన్లు 1.73% నుంచి 13.39% కు 1166 బిపిఎస్ పెరిగాయి. ఎచ్ 1ఎఫ్ వై25లో, ఆదాయం 90.31% పెరిగి, ఎచ్1 ఎఫ్ వై 24లో రూ. 9218.79 లక్షల నుంచి 25లో రూ. 17544.03 లక్షలకు చేరింది. ఈబిఐటిడిఏ 606.59% పెరిగి, రూ. 179.60 లక్షల నుంచి రూ. 1269.04 లక్షలకు చేరింది. 2006లో స్థాపితమైన జీ జీ ఇంజనీరింగ్, అధిక నాణ్యత మరియు ఖచ్చితత్వంపై దృాఎష్టి పెట్టి పరిశ్రమలో ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకుంది. కంపెనీ విభిన్న పరిశ్రమలలో,ముఖ్యంగా ఇన్ఫ్రాస్ట్రక్చర్, నిర్మాణం మెగా ప్రాజెక్టులలో ఉపయోగించ బడుతున్న ఉత్పత్తులు అందిస్తుంది. జీ జీ ఇంజనీరింగ్ లిమిటెడ్, విశ్వాసం, నమ్మకం అంకితభావంతో ముందుకు సాగి, తన వాటాదారులు ప్రపంచ సమాజానికి మెరుగైన భవిష్యత్తు నిర్మాణంలో కృాఎషి చేస్తోంది.

# వికసిత్ భారత్ లక్ష్యంగా ప్రధాన మంత్రి మోదితో అడుగులు వేద్దాం : శిల్ప రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి అసమర్ధ ప్రజాపాలనకు అసంతృప్తిగా ఉన్న తెలంగాణ ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పా రెడ్డి అన్నారు. ఆదివారం కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షుడు వినోద్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో చేపట్టిన భారతీయ జనతా పార్టీ సభ్యత నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శిల్ప రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు పోలింగ్ బూత్ల నందు ఇంటింటికి గడప గడపకు ప్రతి ఒక్కరిని పలకరిస్తూ కేంద్రంలో బిజెపి అందిస్తున్న సుపరిపాలన.. సంక్షేమ పథకాలను వివరిస్తూ అతిపెద్ద పార్టీ అయినా భారతీయ జనతా పార్టీలో సభ్యత్వాలను పార్టీ శ్రేణులతో కలిసి పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియ ఉత్సవంలా జరుగుతుందని తెలిపారు. ఎక్కడికక్కడ ప్రజలు స్వచ్ఛందంగా ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకుంటున్నారని అన్నారు. అదేవిధంగా 88 00 00 2024 నెంబర్ కు మిస్డ్ కాల్ ఇవ్వడం ద్వారా వచ్చే లింక్ లో వివరాలు జతపరచి బీజేపీ సభ్యత్వం సులువుగా పొందవచ్చని తెలిపారు. ఒకవేళ స్మార్ట్ ఫోన్ లేకుంటే, స్థానిక బీజేపీ కార్యకర్త అందించే పేపర్ ఫాంలో సమాచారాన్ని నింపి పార్టీ సభ్యులుగా పొందే సదుపాయం ఉందని తెలిపారు. దేశ వ్యాప్తంగా ఇప్పటికే తొమ్మిది కోట్ల మంది సభ్యత్వం తీసుకున్నారని అన్నారు. ఈ నమోదు సంఖ్య మరింత వేగవంతంగా పెరిగే అవకాశం ఉందని బిజెపి పట్ల ప్రజల్లో విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. వికసిత్ భారత్ లక్ష్యంగా అడుగుల వేస్తున్న భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కి మద్దతుగా నిలవాలని ఈ సందర్భంగా శిల్ప రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సూర్య రావు, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, నాయకులు గోపి, రాము, సోమశేఖర్, భగవంత్, అనీల్, సంతోష్, శేఖర్, సూరిబాబు, ప్రేమ్ కుమార్, వెంకటరమణ, జగదీష్, చలపతి, వినోద్, జ్యోతి, శ్రీమతి రేణుక, లహరి తదితరులు పాల్గొన్నారు.

# హిమాయత్ నగర్‌లో ది ఇన్వెస్టర్ కో టిఐసి అకాడమీ ప్రారంభం

హైదరాబాద్ మేజర్ న్యూస్ : ఫైనాన్షియల్ మార్కెట్ లో పురోగమనానికి దిక్సూచి.. ది ఇన్వెస్టర్ కో నగరంలోని టిఐసి అకాడమీని హిమాయత్ నగర్ లోని, హార్మనీ ప్లాజా,5వ అంతస్తు లో టిఐసి వ్యవస్థాపకులు రక్షత్ గోయల్, టిఐసి మాస్టర్ ఫ్రాంచైజీ నిర్వహకులు విశ్వనాథ్ సామా మరియు అకాడమీ ఫ్రాంచైసీ నిర్వహకులు సంజయ్ దోల్వానీ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యవస్థాపకులు మాట్లాడుతూ టిఐసిని రక్షత్ గోయల్ , హర్షజైన్ వ్యవస్థాపించారు. నూతన ట్రేడర్లు, ఇన్వెస్టర్లు తక్కువ రిస్కుతో పూర్తి సామర్థ్యంతో మార్కెట్లోకి దూసుకుని వెల్లేలా చేయడంలో టిఐసి అగ్రగామిగా ఉంది. వ్యాపార కుటుంబంలో జన్మించిన రక్షత్, హర్ష్ వ్యాపార నైతిక సూత్రాలను, చిన్న వయసు నుండే క్రమశిక్షణతోకూడిన నిర్ణయ శక్తిని అలవరచు కున్నారు. ఇప్పుడు కేవలం 23 ఏళ్ల వయసు లోనే తమ టిఐసిలో ఈ విలువలను అందిస్తున్నారు. టిఐసి అద్భుతమైన ఫైనాన్షియల్ ఎడ్యుకేషన్ స్టార్టప్. ఇది టెక్ట్స్ బుక్ నాలెడ్జికి, ప్రాక్టికల్ అప్లికేషన్కు మధ్య గ్యాపు తొలగిస్తుంది. వాళ్ళ కి ఉన్న ఫైనాన్స్ నాలెడ్జి తో నష్టం కలిగించని ఎంటర్ ప్రెన్యూర్షిప్ను పెంపొందిస్తుంది. సత్వర నిర్ణయాలు తీసుకోవడం, వెంటనే అమలు చేయడం గురించి తెలుసుకుంటారు. వారు సవాళ్లను గుర్తించి పరిష్కారం చేయడంలో సమయము వృథా కాకుండా చేస్తారు. అయితే వీరికున్న నాయకత్వ శైలితో ఎంతో మందిని డైనమిక్ సిబ్బందిగా తయారు చేసుకున్నారు. దాని వల్ల అవసరమైనప్పుడు చొర వతో సమర్ధతతో ఎల్లప్పుడూ ముందుకు సాగే పటిష్టమైన ఒక బృందంపై దృష్టి సారిస్తోంది. ఒకే ఒక్క దృక్కోణంతో పనిచేసే బృందాన్ని పెట్టుకోవాలని నేను అనుకుంటాను. అయితే పరిష్కారం ప్రాధాన్యతతెలుసుకుని ముందుకు సాగుతూ ఆలోచనలతో ఎల్లప్పుడూ అధ్యయనం చేస్తూ ఉండాలి అని ప్రతి ఒక్కరికి ఫైనాన్షియల్ మార్కెట్ ట్రేడింగ్ అందుబాటులో ఉండాలన్న ఏకైక లక్ష్యంతో టిఐసి అనేక అవకాశాలు గల బృహత్ ప్లాట్ఫాంను అందుబాటులోకి తెచ్చింది. దీనివల్ల వ్యక్తులు ట్రేడింగ్ నేర్చుకోవడానికి, ప్రాక్టీసు చేయడానికి, సంపాదించు కోవడానికి తద్వారా ఇండియాలో యాక్టివ్ ట్రేడర్ల పరిమాణం పెంచడానికిఐసి (ది ఇన్వెస్టర్ కంపెనీ) ద్వారా సాధ్యమవు తుంది. ఫైనాన్షియల్ మార్కెట్లలో ప్రతి వ్యక్తికి నాలెడ్జి, స్కిల్స్, మార్కెట్లలో సంక్లిష్టతలను అధిగమించి విశ్వాసాన్ని, విజయాన్ని సాధించడానికి దారి చూపడమే మా లక్ష్యం రక్షత్, హర్ష్ సంస్కృతిని గౌరవిస్తే విజయం సాధించ వచ్చని విశ్వసిస్తారు. స్టాక్ మార్కెట్లో సామాన్య ప్రజలు ఎలా పెట్టుబడి పెట్టుకోవాలో తెలుసుకోడానికి, ప్రాక్టీసు చేసుకోడానికి, స్టాక్ మార్కెట్లో విజయం సాధించడానికి టిఐసి సహకరిస్తుంది.



మరో ముఖ్య విషయం ఏమిటంటే టిఐసి మొదటి ఇంటర్నేషనల్ ఫ్రాంచైజీని దుబైలో ప్రారం భించబోతోంది. ఇది ఈ కంపెనీ గ్లోబల్ విస్తరణలో ప్రధానమైన తొలి అడుగు. విజయం అనేది మార్కెట్ని కేవలం ఆదిపత్యం చేయడమే కాకుండా దానికి మీరు అనుసరించే మార్గం కూడా ముఖ్యంగా ఉండాలని రక్షత్ నొక్కి చెప్పారు. స్టాక్ మార్కెట్లో పాఠాలు నేర్చుకుని, ప్రాక్టీసు చేసుకుని విజయం సాధించాలనుకునే వారి కోసం టిఐసిమొదటి ఇంటర్నేషనల్ ను ప్రారం భిస్తోంది. మార్కెట్లో లాభాలు సంపాదించడం విజయం కాదు, నీ సొంత మార్గం సంపాదించుకోవడం ముఖ్యం అని రక్షత్ చెబుతారు. మిగితా వారి కంటే మేం భిన్నంగా, ప్రాక్టికల్, రిస్క్ లెర్నింగ్ను అందిస్తున్నాం. మా విద్యార్థులు వర్చువల్ క్యాపిటల్ను ఉపయోగించి రియల్ టైమ్ మార్కెట్ డేటాను ఉప యోగించి ట్రేడింగ్ చేస్తారు. దీనివల్ల వారికి ఆర్థిక నష్టం లేక పోయినా మంచి అనుభవం వస్తుంది. ఈ విధంగా మా విద్యార్థులు చార్టులను విశ్లేషిం చుకుని లాభదా యకమైన ట్రేడ్లను ఎంచుకుంటారు. మా ట్రేడింగ్ ప్లాట్ఫామ్తో టిఐసి ద్వారా మా విద్యార్థులు స్వ యంగా ట్రేడింగ్ చేస్తారు. గేమ్ ఛేంజరా? ఎలడి ద్వారా వచ్చిన లాభాలను రియల్ టైమ్గా విద్యార్థులకు చెల్లిస్తాము. దీని వల్ల విద్యార్థులు తమ డబ్బు కోల్పోకుండా నిజమైన మార్కెట్ పరిస్థితులను పరిశీలించుకునే నైపుణ్యాలను పెంచుకుని మార్కెట్ల నుంచి నిజమైన లాభాలను పొందే అవకాశము పొందుతారు. అని అన్నారు.

# తెలంగాణ ఆర్చరీ క్రీడా అసోసియేషన్ నూతన కార్యవర్గం





హైదరాబాద్ మేజర్ న్యూస్ : తెలంగాణ ఆర్చరీ అసోసియేషన్ ఎన్నికలు హైదరాబాదు మాసబ్ ట్యాంక్, లో జరిగాయి ఈ ఎన్ని కలలో అధ్యక్షులు :టి . రాజు అడ్వకేట్ ఉపా ధ్యక్షులు డా. ఎల్ బి లక్ష్మీకాంత్ రాథోడ్ పూర్వ వైస్ ఛాన్సర్ పాలమూరు విశ్వవి ద్యాలయం ప్రధాన కార్యదర్శి పి . అరవింద్ కుమార్ కోశాధికారి, . కంచర్ల సత్యప్రసాద్, సహాయ కార్యదర్శి ఎస్. విజయకుమార్ రెడ్డి ప్రముఖ పాత్రికే యులు ఎన్నికైనారు వీరందరూ అధ్యక్షులు టి రాజు ఉమ్మడి మెదక్ జిల్లా గజ్వేల్ కు చెందిన ప్రముఖ హైకోర్టు న్యాయవాది గత రెండు పర్యాయాలుగా తెలంగాణ ఆర్చరీ సంఘానికి ఉపాధ్యక్షులుగా అలాగే గత 40 సంవత్సరాల పాటు అనేక క్రీడా సంఘాలకు తన సేవలు అందజేశారు. అట్లే అనేక సంక్షేమ సంస్థలలో తన సేవలు అందిస్తున్నారు. ఉపాధ్యక్షులు డా. ఎల్ బి . లక్ష్మీకాంత్ రాథోడ్ పూర్వ వైస్ ఛాన్సర్ పాలమూరు విశ్వవిద్యాలయం. వివిధ క్రీడా రంగాలలో విశేష అనుభవం ఉన్నవారు. సీనియర్ ప్రొఫెసర్ వ్యాయామ విద్య. ప్రధాన కార్యదర్శి పి . అరవింద్ కుమార్ పూర్వ ఆర్చర్ క్రీడాకారుడు. కోశాధికారి కంచర్ల సత్యప్రసాద్ రంగారెడ్డి జిల్లా ఒలంపిక్ సంఘ సంయుక్త కార్యదర్శి మరియు రంగారెడ్డి జిల్లా ఆర్చరీ సంఘ కార్యదర్శి- సంయుక్త కార్యదర్శి ఎస్. విజయకుమార్ రెడ్డి ప్రముఖ పాత్రి కేయులు. అట్లే నల్లగొండ జిల్లా అధ్యక్షులు ఇట్టి కార్యక్రమానికి విచ్చేసి పలు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎన్నికైన నూతన అధ్యక్షులు టి. రాజు ని ఇతర సంఘ కార్యవర్గాన్ని శాలు వలతో మరియు బొకేలతో సత్కరించారు. పూర్వ సంఘ అధ్యక్షులు అనిల్ కామినేని, పూర్వ కార్య దర్శి, ఈగ సంజీవరెడ్డి మరియు కోశాధికారి పుట్ట శంకరయ్య ను కూడా సన్మానించారు ఇట్టి ఎన్నికలకు అఖిలభారత ఆర్చరీ సంఘం, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ మరియు తెలంగాణ ఒలంపిక్ సంఘాల నుండి పరిశీలకులను పంపించడము జరిగి వారి పర్యవేక్షణలో ఎన్నికలు సజావుగా జరిగిన. ఈ సందర్భముగా నూతన అధ్యక్షులు టి. రాజు మాట్లాడుతూ తమ కార్యవర్గం, సంఘం అన్ని జిల్లాల కార్యవర్గాల మనోభావాలకు అనుగుణము రాష్ట్ర సంఘాన్ని తీర్చిదిద్దుతామని, పూర్వ వైభవాన్ని నిలబెడుతూ ఆర్చర్ల నైపుణ్యతను పెంచే కోచింగ్ క్యాంపులను నిర్వహిస్తామని అట్లే ఆర్చరీని అన్ని జిల్లాలకు విస్తరింప చేస్తామని తెలియజేశారు.

# శాంతి సౌభ్రాతృత్వవంతోనే దేశ ప్రగతి జిల్లా గణేష్ నేత



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :శాంతి సౌభ్రాతృత్వవంతోనే దేశ ప్రగతి అని ప్రతి ఒక్కరు గుర్తించాలని శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా గణేష్ నేత అన్నారు. అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో ఎన్ టి ఆర్ నగర్ , కెటిఆర్ సి కాలనీలో మైనారిటీ సోదరులు నిర్వహించిన గ్యార్వి షరీఫ్ కార్యక్రమంలో జిల్లా గణేష్ నేత పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా గణేష్ మాట్లాడుతూ కులాలకు, మతాలకు అతీతంగా అందరూ ఒకటేనని భారతీయ సంస్కృతి ప్రపంచానికే ఆదర్శం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రెహమాన్, రూబెన్, శివ, ఫజల్, మజర్, గౌస్, ఇస్మాయిల్, జాఫర్, కృపాకర్, మతపెద్దలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# వ్యక్తి అదృశ్యం



హయత్ నగర్, మేజర్ న్యూస్ః టీచర్ జాబ్ రాలేదని మనస్థాపంతో ఉన్న ఓ వ్యక్తి అదృశ్యమైన ఘనట హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ, హయత్ నగర్ పరిధిలోని మల్లేశ్ కాలనీకి చెందిన మొలుగూరి రవి గత కొంత కాలంగా డీఎస్సీ ప్రిపేర్ అవుతున్నాడు. టీచర్ జాబ్ రాకపోవడంతో కొన్ని రోజులుగా మనస్థాపంతో ఎవరితోనూ మాట్లాడకుండా ఉంటున్నాడు. శనివారం ఉదయం భార్య బయటకు వెళ్లి ఇంటికి వచ్చే సరికి రవి కనిపించలేదు. ఫోన్ చేయగా స్వీచ్ ఆఫ్ వచ్చింది. చుట్టుపక్కల, బంధువుల వద్ద వెతికినా ఆచూకీ లభిం చలేదు. దీంతో భార్య నర్మద ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.



మాలకాజ్గిరి శాసన సభ్యులు మర్రి రాజ శేఖర్ రెడ్డి ల కూతురు శ్రేయ -ఆదిత్యల రెడ్డి ల వివాహం శంషాబాద్ ఎమ్. జి. ఆర్.. ఎరేనా కన్వెన్షన్ హాల్లో ఆదివారం ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకలకు ఆల్వాల్ సర్కిల్ 134, డివిజన్ కార్పొరేటర్ చింతల విజయ శాంతి శ్రీనివాస్ రెడ్డి హాజరై వధూ -వరులను ఆశీర్వదించారు. ఆమెతో పాటు బి. ఆర్. ఎస్. నాయకులు మహిళా ప్రతినిధులు, కార్యకర్తలు పెద్దశంఖ్యలో పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం పని చేస్తున్నది

## : దామోదర్ రాజనర్సింహ, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి

- జోగిపేట మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారానికి హాజరైన దామోదర్ రాజనర్సింహ
- రైతుల సంక్షేమం కోసం పనిచేసి పాలకవర్గం రైతుల మెప్పు పొందాలి
- రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగు కోసమే సన్న రకాలకు ప్రాధాన్యత
- సన్న రకాలకు రాష్ట్ర ప్రభుత్వం 500 బోనస్ అందజేస్తోంది
- బోనస్ ఇవ్వడం ద్వారా రైతుల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి : తెలంగాణ ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తోందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. ఆదివారం జోగిపేట వ్యవసాయ మార్కెట్ యార్డు నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి జాహిరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ శెట్కార్ తో కలిసి మంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.రైతుల ఆర్థిక అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది. గ్రామాలు అభివృద్ధి పథంలో ముందంజ వేస్తాయి" అని మంత్రి అన్నారు. సంగారెడ్డి జిల్లాపై ప్రత్యేక దృష్టితో జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, ప్రతి రైతు అభివృద్ధి చెందేలా పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. జోగిపేట వ్యవసాయ మార్కెట్ యార్డు అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని దామోదర్ రాజనర్సింహ తెలిపారు.మార్కెట్ యార్డు పాలకవర్గం రైతుల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పనిచేసి, మార్కెట్ యార్డు కు పేరును తీసుకురావాలన్నారు. రాష్ట్రంలోని జోగిపేట మార్కెట్ యార్డుకు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చేలా పాలకవర్గ సభ్యులు పనిచేయాలన్నారు.రైతుల ఆర్థిక స్థితిని మెరుగుపర్చడమే తమ పథకాల ప్రధాన లక్ష్యమని వివరించారు.రైతుల సంక్షేమం కోసం పలు పథకాలు అమలులో ఉన్నాయని మంత్రి వివరించారు. పంటలకు మద్దతు ధరను నిర్దేశించి రైతుల ఆర్థిక పరిస్థితిని బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. సంగారెడ్డి జిల్లాలో 211 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులు కనీస ధరకు తమ పంటలను విక్రయించేలా సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. రైతులు తగిన ప్రతిఫలాన్ని పొందేలా ఈ చర్యలు ఉపయోగపడుతాయని అన్నారు.సంస్కరణలలో భాగంగా సన్న రకం ధాన్యాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచుతున్నామని మంత్రి వివరించారు. సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ .500 రూపాయల బోనస్ ను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం ద్వారా రైతులకు ఆర్థిక సహాయం అందేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు..రైతులకు అవసరమైన విత్తనాలు మరియు ఎరువులు సకాలంలో



అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పంటలు సాగు చేసేందుకు మార్కెట్ కమిటీలు విత్తనాలు, ఎరువులను సరఫరా చేయడంలో సహకరించాలని సూచించారు.రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు మార్కెట్ కమిటీలను మరింత బలోపేతం చేయాలని మంత్రి సూచించారు. రైతులకు అవసరమైన సేవలను సమర్థంగా అందించడంలో, ప్రభుత్వం, రైతులకు మధ్య వారధిగా వ్యవహరించడంలో మార్కెట్ కమిటీల పాత్ర ప్రాధాన్యతగలదని చెప్పారు. రైతులకు ఎటువంటి సమస్యలు రాకుండా కమిటీలు సమర్థంగా తమ విధిని నిర్వహించాలని అన్నారు.రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అంకితమై ఉందని, రైతుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే తమ ప్రధాన లక్ష్యమని మంత్రి చెప్పారు. రైతుల కోసం తీసుకొచ్చిన పథకాల ఫలాలు వారి జీవితాల్లో మార్పును తీసుకురావాలని ప్రభుత్వం సంకల్పించిందని వివరించారు. ఈ కార్యక్రమంలో జోగిపేట మార్కెట్ యార్డు అధికారులు, నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు, ప్రజా ప్రతినిధులు.

# విద్యార్థులు ఆరోగ్య పరిస్థితిపై ఆసుపత్రి లో వైద్యులతో కలెక్టర్ సమీక్ష

## పరిస్థితి విషమంగా ఉన్న విద్యార్థులను ప్రైవేటు ఆసుపత్రులకు తరలించడానికి ఏర్పాట్లు



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాలతో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆదివారం సాయంత్రం సంగారెడ్డి జిల్లా ఆసుపత్రిని సందర్శించి విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులతో మాట్లాడారు. సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలంలోని కస్తూరిబా పాఠశాల విద్యార్థులు అస్వస్థతకు గురై సంగారెడ్డి జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉండడంతో విషయం తెలిసిన మంత్రి ఆకస్మిక తనిఖీ నిర్వహించి విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను పరామర్శించారు విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించడంతో కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆసుపత్రిని సందర్శించి విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులతో మాట్లాడారు. విద్యార్థుల పరిస్థితిపై వైద్యులతో సమీక్షించారు.విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. పరిస్థితి విషమంగా ఉన్న విద్యార్థులను వెంటనే మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ ఆస్పత్రికి తరలించేలా ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ అనిల్ కుమార్ వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

# కస్తూరిబా విద్యార్థులను పరామర్శించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ

- విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై ఆరా - విద్యార్థులకు మెరుగైన వైద్య సదుపాయం అందించాలని ఆదేశం - అవసరమైతే విద్యార్థులకు ప్రైవేట్ ఆసుపత్రిలో మెరుగైన చికిత్స అందించాలని ఆదేశం

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి..అస్వస్థతకు గురై సంగారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న న్యాల్కల్ కస్తూరిబా గురుకుల విద్యార్థులను రాష్ట్ర వైద్య ఆరోగ్య మంత్రి దామోదర్ రాజానర్సిహా ఆదివారం పరామర్శించారు.న్యాల్కల్ మండలంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అస్వస్థత గురి కావడంతో సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు విషయం తెలిసిన వైద్య ఆరోగ్య మంత్రి దామోదర్ రాజానర్సిహా ఆసుపత్రిని సందర్శించి విద్యార్థులను పరామర్శించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి గురించి మంత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వారికి మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆస్పత్రి వైద్యులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఆయన విద్యార్థులకు ధైర్యాన్ని నూరిపోస్తూ, వారు త్వరగా



కోలుకుంటారని ధైర్యం చెప్పారు. విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి, వారు అధైర్యపడవద్దని, పిల్లలకు ధైర్యం చెప్పాలని అవసరమైతే ప్రైవేట్ ఆస్పత్రిలో మెరుగైన వైద్య సౌకర్యం కల్పించనున్నట్లు వారికి ధైర్యం చెప్పారు ప్రభుత్వం విద్యార్థులకు అండగా ఉన్నదని భరోసా కల్పించారు . ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అనిల్ కుమార్, విద్యార్థుల పరిస్థితిని మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యులు , సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య మహాసభ నూతన కమిటీ సభ్యులకు ఘన సన్మానం



సిద్దిపేట జిల్లా గజ్వేల్ కిరాణా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఇటీవల నూతనంగా ఎన్నికైన ఆర్యవైశ్య మహాసభ గజ్వేల్ మండల అధ్యక్షుడు జగ్గయ్యగారి శేఖర్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ అధ్యక్షుడు అత్తెల్లి శ్రీనివాస్, గజ్వేల్ మండల ఆర్యవైశ్య యువజన అధ్యక్షుడు నేతి గౌరీశంకర్, ఆర్యవైశ్య మహాసభ నూతన కమిటీ సభ్యులను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు, ఈ సందర్భంగా కిరాణా అసోసియేషన్ అధ్యక్షుడు సిద్ది బిక్షపతి, నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ మాట్లాడుతూ ఆర్యవైశ్య మహాసభ నూతన కమిటీకి అభినందనలు తెలిపి ఆర్యవైశ్యుల హక్కుల సాధన కోసం నూతన కమిటీ కృషి చేయాలని సమాజ సేవలో తమ వంతు పాత్ర పోషించి మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మెట్ రాములు, గజ్వేల్ మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు జగ్గయ్య గారి శేఖర్ ఉపాధ్యక్షుడు మల్యాల వెంకటేశం ప్రధాన కార్యదర్శి సూర్య ఆంజనేయులు కోశాధికారి వెంకటేశం ఆర్యవైశ్య మహాసభ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ అధ్యక్షుడు అత్తెల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు అయిత సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కొండపాక శ్రీనివాస్, కోశాధికారి కొమ-రవెల్లి రమేష్,నాయకులు తేరాల రాజు, ప్రసాద్, ఉమేష్, తదితరులు పాల్గొన్నారు

# ప్రతిపక్ష నేత కేటీఆర్ బంధువు ఇంటి పై పోలీసుల దాడి దుర్మార్గం

## ఉద్యమకారుడు జిన్నారం వెంకటేశు గౌడ్



జిన్నారం మేజర్ న్యూస్:బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బంధువు నివాసంపై ప్రభుత్వం కక్షపూరితంగా దాడి చేయడానికి ఉద్యమకారుడు జిన్నారం వెంకటేశం గౌడ్ ఖండించారు. ఈ మేరకు ఆయన ఆదివారం జిన్నారంలో మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరిత ధోరణి వ్యవహరిస్తుందని మండిపడ్డారు. పోలీసులు ఎలాంటి అరెస్టు లేకుండా ఇంటి తాళాలు పగలగొట్టి సోదాలు ఎలా చేస్తారని ప్రశ్నించారు. ఇది కక్ష సాధింపు చర్యని అన్నారు. ప్రతిపక్ష నేత బంధువు ఇంటిపై దౌర్జన్యానికి పరాకాష్ట అన్నారు. అసలు ఎక్కడో ఏదో జరిగితే అందులో కేటీఆర్ కి ఏం సంబంధం ఉందని ప్రశ్నించారు. గతంలో రేవంత్ రెడ్డి సోదరులపై చాలా ఆరోపణలు కూడా వచ్చాయన్నారు. అప్పుడు ఇలాగే చేశారా వారి ఇళ్లపై పోలీసులు సోదాలు చేసే దమ్ముందా అని ప్రశ్నించారు. స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి తమ్ముళ్లే పోలీసులతో సెటిల్మెంట్ చేసుకోమని బాధితులను బెదిరించారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బిజెపి కలిసి నాటకమాడుతున్నాయన్నారు. ప్రధాని మోడీ అధానీలే రేవంత్ ప్రభుత్వాన్ని వెన్నుండి నడిపిస్తున్నారని ఎద్దేవా చేశారు. నిజాం కాలంలో కూడా ఇంత దుర్మార్గంగా పాలన జరగలేదన్నారు. చిల్లర దాడులకు భయపెట్టలేరు అనే విషయాన్ని గమనించాలన్నారు. అరెస్టులు ఉద్యమకారులకు కొత్త ఏమి అని కాదన్నారు. అసలు ఎఫ్ఐఆర్ కాపీ సెర్చ్ వారెంట్ లేకుండా పోలీసులు సోదాలు చేయడం అత్యుత్సాహం అన్నారు. రేవంత్ సర్కార్ వైఫల్యాలు కపిపుచుకునేందుకే ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారన్నారు. ప్రజల నుంచి వ్యతిరేకత తట్టుకోలేకపోతున్నారని ఈ ఘటనలను బట్టి అర్థమవుతుందన్నారు. ప్రతిపక్ష నేతగా కేటీఆర్ కి వస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేక దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజా గొంతుకైనా కేటీఆర్ కు సమాధానం చెప్పలేక చిల్లర వేషాలకు దిగారని ఎద్దేవా చేశారు. పొంగులేటి ఇంట్లో విదేశీ వాచిన వ్యవహారం ఎటు పోయిందని ప్రశ్నించారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా ప్రజా పోరాటాన్ని మాత్రం ఆపేది లేదన్నారు. ప్రతిపక్షనేత కేటీఆర్ కు ప్రజలే రక్షించుకుంటారని దీమా వ్యక్తం చేశారు. సెక్యూరిటీ లేకుండా వస్తే కేటీఆర్ రేవంత్ చరిష్మా ఏంటో తెలుస్తుంది అన్నారు. కాంగ్రెస్ నాయకులు చెప్పినట్టు కాకుండా చట్టపరిధిలో పోలీసులు పని చేయాలని డిజిపి సమాధానం చెప్పాలన్నారు. రేవంత్ సర్కార్ ఇందుకు తగిన మూల్యం చెల్లించుకుంటుందన్నారు. కాంగ్రెస్ నాయకులు రౌడీల్లాగా వ్యవహరిస్తున్నారని కేటీఆర్ బంధువు ఇంటిపై దౌర్జన్యాన్ని ఖండించారు.